

# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

April - September - 2020 | For private circulation only | Volume - 1 Issue - 7




# పంట సాగుదార్ల (కౌలు రైతు) గుర్తింపు కార్డుల ప్రచారోద్యమం

## ఉద్దేశ్యాలు



- పంట సాగుదారు కార్డు పొందడం ఎలా అనే అంశంపై కౌలుదార్లకు అవగాహన కల్పించడం.
- భూ యజమానులందరికి తమ కౌలుదారులకు తగు సహాయ సహకారాలు అందజేసేవిధంగా తగిన అవగాహన కల్పించడం.
- సాగుదార్లకు (కౌలుదార్లకు) పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు వినియోగించుకునేందుకు సాగుదార్ల కార్డు యొక్క ఆవశ్యకతను తెలియజేయడం.

**కౌలు రైతులకు మరియు భూ యజమానులకు కౌలు రైతు గుర్తింపు కార్డులపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో, రాష్ట్ర ప్రభుత్వం 2020, జులై 20 నుండి ఆగస్టు 7 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి కౌలు రైతుల గుర్తింపు కార్డుల ప్రచారోద్యమంలో భాగంగా డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో ఆగస్టు 3వ తారీఖు నుండి 7వ తారీఖు వరకు కౌలు రైతు గుర్తింపు కార్డుల ప్రచారోద్యమం గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో నిర్వహించబడినది. ఈ కార్యక్రమము యొక్క ముఖ్యోద్దేశం.**

1) భూ యజమానులందరూ తమ కౌలుదారులకు తగు సహాయ సహకారాలు అందజేసేవిధంగా అవగాహన కల్పించడం. 2) పంట సాగుదారు కార్డుదారులందరికీ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో క్రాప్‌లోన్లు మంజూరు చేయడం. 3) పంట సాగుదార్లు అందరికి కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేయడం 4) వివిధ రుణ సంస్థలు నుండి తీసుకున్న రుణాన్ని ఇంతవరకు చెల్లించని రైతులకు తిరిగి రుణం చెల్లించేటట్లు అవగాహన కల్పించడం, పంట సాగుదారు కార్డుల ముఖ్య ఉద్దేశాలైన... (1) సాగుదారులకు (అంటే కౌలు రైతులకు) పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు వినియోగించుకునేందుకు అర్హత కల్పించడం. (2) భూ యజమానులకు వారి భూమిపై ఉన్న హక్కులను పూర్తిగా కాపాడడం గురించి అవగాహన కల్పించడం జరిగింది.

డి.బి.ఆర్.సి. వారు కౌలురైతుల గుర్తింపు కార్డుల పూర్తి సమాచారముతో కూడిన కరపత్రమును ముద్రించడం జరిగింది. ఆ కరపత్రములో ప్రచారోద్యమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, పంట సాగుదారు కార్డు ముఖ్య ఉద్దేశ్యాలు, కౌలు రైతుల గుర్తింపునకు ముఖ్యమైన నిబంధనలు, గ్రామ వాలంటీర్ మరియు వి.ఆర్.ఒ. బాధ్యతలు, సాగుదారు కార్డు పొందడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమాచారముతో కూడిన ఫ్లెక్స్ బ్యానర్లు ప్రముఖ కూడలిలో, మండల అధికారి కార్యాలయములలో, ఆటోలకు అంటించి, కరపత్రములు పంచుట ద్వారా
















ఈ ప్రచారోద్యమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో గ్రామ సచివాలయం సిబ్బంది, వి.ఆర్.ఒ., విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమములో కౌలు రైతులకు మరియు భూ యజమానులకు గల అనేక సందేహాలను తీర్చడం జరిగింది. కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వి.ఆర్.ఒ. సహకారంతో వెంటనే కౌలు రైతు గుర్తింపు కార్డును నమోదు చేయించడం జరిగింది. అదేవిధంగా భూ యజమానులకు వారి భూమిపై హక్కు కల్పించి, కౌలు రైతులకు సహకరించే విధంగా అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమము డి.బి.ఆర్.సి. పని చేయుచున్న జిల్లాల అయినటువంటి ప్రకాశం, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో నిర్వహించబడినది. ఈ కార్యక్రమము ద్వారా 15 మండలాలు, 75 గ్రామాలలోని 1306 కౌలు రైతులు మరియు 360 భూ యజమానులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమము ద్వారా 252 కౌలు రైతులకు, కౌలు రైతుల గుర్తింపు కార్డులు నమోదు చేయించడం జరిగింది. 2925 కరపత్రములను పంచడం జరిగింది. జిల్లాల వారీగా వివరాలు:

గుంటూరు జిల్లాలో 4 మండలాలు, 24 గ్రామాలలోని 366 కౌలు రైతులు మరియు 89 భూ యజమానులకు, పశ్చిమ గోదావరి జిల్లాలో 4 మండలాలు, 19 గ్రామాలలోని 246 కౌల రైతులు మరియు 89 భూ యజమానులకు, ప్రకాశం జిల్లాలో 7 మండలాలు, 32 గ్రామాలలోని 694 కౌలు రైతులు మరియు 182 భూ యజమానులకు అవగాహన కల్పించడం జరిగింది. గుంటూరు జిల్లాలో 52 మంది, పశ్చిమ గోదావరి జిల్లాలో 138 మంది, ప్రకాశం జిల్లాలో 62 మంది కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డుకు నమోదు చేసుకోవడం జరిగింది. ■




# వేస్ట్ పిక్కర్ల పిల్లలకు కోవిడ్-19 నియంత్రణపై అవగాహనా కార్యక్రమాలు



**ప్రపంచ చరిత్రలో తనకంటూ ఒక అధ్యయనం సృష్టిస్తూ అగ్రదేశాల అభివృద్ధిని సైతం అడ్డుకట్ట వేస్తూ లాక్‌డౌన్ పేరిట అందరినీ ఇంటికే పరిమితం చేసింది కరోనా వైరస్. గత 9 నెలలుగా పేద, ధనిక, పెద్ద, చిన్న, ప్రాంతీయ బేధాలు లేకుండా అందరినీ భయాందోళనలకు గురి చేసింది కరోనా వైరస్. ముఖ్యంగా చిన్న వారికి, వయసు పైబడిన పెద్ద వారికి వేగంగా వ్యాపిస్తూ నేటికీ విస్తరిస్తూనే ఉంది కరోనా వైరస్.**

లాక్‌డౌన్ పేరుతో ప్రభుత్వం ఎంతో కఠినంగా నిబంధనలు అమలు చేస్తున్నప్పటికీ ఎంతో మందికి ఈ వైరస్‌ను గూర్చిన సరైన అవగాహన లేకపోవడం, అవగాహన ఉన్నప్పటికీ అవసరమైన రక్షణ పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఎంతోమంది ఈ వైరస్ బారిన పడుతున్నారు. అవగాహన లేని వారిలో అసలు ప్రభుత్వ గుర్తింపులోనే లేని వేస్ట్‌పిక్కర్లు ముందంజలో ఉన్నారు. అయితే వేస్ట్ పిక్కర్లకు కరోనాను గూర్చిన అవగాహనను కల్పించేందుకు డి.బి.ఆర్.సి. ఎన్నో కార్యక్రమాలు నిర్వహించింది. అందులో భాగంగానే వేస్ట్ పిక్కర్ల నివాస ప్రాంతాలకు వెళ్ళి వారందరికి "పప్పెట్ షో" ప్రదర్శన రూపంలో కోవిడ్-19 గూర్చిన అవగాహనను కల్పించడం మొదలుపెట్టింది.

ఇందులో భాగంగా విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తెనాలి, ఏలూరు పట్టణాల్లో వున్న వేస్ట్ పిక్కర్లకు, వారి పిల్లలకు కరోనా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, అదేవిధంగా విద్య, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత గురించి "పప్పెట్ షో" ద్వారా అవగాహనను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పిల్లలు, పెద్దలు ఎంతో క్రమశిక్షణతో సామాజికదూరం పాటిస్తూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కరోనా వైరస్ అంటే ఏమిటి? ఎలా మనుషులకు సోకుతుంది? వ్యాధి లక్షణాలు ఏమిటి? వస్తే ఏవిధంగా తగిన చికిత్స తీసుకోవాలి? పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యత అనే అంశాలను గూర్చి అవగాహన కల్పించడం జరిగింది.

కోవిడ్-19 రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాస్కుల ను ఎందుకు ఉపయోగించాలి? శానిటైజర్లను తరచుగా ఉపయోగించడం వలన ఎలా ఈ వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చు, మనిషికి, మనిషికి దూరం ఎందుకు పాటించాలి? ఎంత దూరం










పాటించాలి? దూరాన్ని పాటించక పోతే కలిగే దుష్పరిణామాలు ఏమిటి? అనేవి పిల్లలకు అర్థమయ్యేలా చక్కగా వివరించారు.

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో:

**కృష్ణా జిల్లా–** జామి రమాదేవి, గంజి ఝాన్సీ, రమణమూర్తి, స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు. **గుంటూరు జిల్లా–** వడ్డే రవితేజ, బందెల రమేష్, జూలపల్లి మంజుల, స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు. **పశ్చిమ గోదావరి జిల్లా–** శింగవరపు జ్యోతి, స్థానిక వాలంటీర్లు, వేస్ట్ పిక్కర్ల పిల్లలు తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా ఈ కార్యక్రమాల్ని నిర్వహించి వేస్ట్ పిక్కర్ల పిల్లలకు, పెద్దలకు అవగాహనను కల్పించడం జరిగింది. ■




# విద్యాచైతన్య ప్రచారోద్యమము

**విద్యతోనే మెరుగైన భవిష్యత్తు సాధ్యం అనే నినాదాన్ని నిరక్ష్యరాస్యులైన వేస్ట్ పిక్కర్ల కుటుంబాలలోకి తీసుకు వెళ్ళేందుకు డి.బి.ఆర్.సి. చేసిన చక్కని ప్రయత్నమే "విద్యా చైతన్య ప్రచారోద్యమం". ఈ ప్రచారోద్యమంలో కేవలం చదువును గూర్చిన నినాదాల్ని మాత్రమే కాక చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించి జీవన ప్రమాణాల్ని మెరుగుపరచడంలో విద్య యొక్క పాత్రను కూడా తెలియజేయడం జరిగింది. చదువుకొనే విద్యార్థులకు ప్రభుత్వం అందించే పథకాలైన 'అమ్మఒడి, మధ్యాహ్న భోజన పథకం, జగనన్న విద్యా దీవెన' లను గూర్చి తెలియజేసి జీవనశైలిలో మార్పుకై విద్య యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది.**

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ విద్యాచైతన్య ప్రచారోద్యమాన్ని నిర్వహించి వేస్ట్ పిక్కర్ల పిల్లలకు విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేసి చైతన్యవంతులను చేయడమే కాకుండా అసలు పాఠశాల ముఖం కూడా ఎరుగని పిల్లలను పాఠశాలలో చేర్పించడం జరిగింది.

బడి ముఖం చూడకుండా చెత్తను ఏరుకుంటున్న పిల్లలను గుర్తించి వారిని బడికి వెళ్ళేలా ప్రోత్సహించింది. ఆ పిల్లలకు సమ్మర్ క్యాంపులను నిర్వహించింది. ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల బడిలో చేరలేకపోతున్న పిల్లలకు దగ్గరుండి










డాక్టరు సర్టిఫికెట్ ఇప్పించి ఆధార్ కార్డులకు అప్లికేషన్లు పెట్టించి అవి రాగానే బడులలో చేర్పించడం జరిగింది.

ఈ క్రమంలో వచ్చిన కరోనా మహమ్మారి వీరి విద్యకు మరోసారి అడ్డుకట్ట వేసింది. లాక్‌డౌన్ కారణంగా పాఠశాలలు మూతపడడంతో వేస్ట్ పిక్కర్ల చదువులకు మళ్ళీ ఆటంకం ఏర్పడింది. మిగిలిన పిల్లలు ఆన్‌లైన్ క్లాసుల ద్వారా చదువు కొనసాగించారు. సొంత ఇల్లు లేక రోడ్డు ప్రక్కన గుడారాల్లో నివసిస్తున్న వీరి పిల్లలకు ఆన్‌లైన్ చదువు అందని ఆకాశంగా మారిపోయింది.

వీరి కోసం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ 'విద్యాచైతన్య ప్రచారోద్యమాన్ని' నిర్వహించి తల్లిదండ్రులను, పిల్లలను చైతన్యపరచింది. డి.బి.ఆర్.సి. స్థానిక దాతల సహాయంతో ఆన్‌లైన్ క్లాసుల ద్వారా చదువుకునేందుకు ట్యాబ్‌లను, టి.విలను సమకూర్చింది డి.బి.ఆర్.సి. వేస్ట్ పిక్కర్లు ఉన్న ప్రతి ఏరియాలో వారి పిల్లల కోసం ఎడ్యుకేషన్ సెంటర్లను ప్రారంభించడం జరిగింది. సామాజిక దూరం, మాస్కు ధరించడం, శానిటైజర్ వినియోగించడం మొదలైన కరోనా నియంత్రణ చర్యలను పాటిస్తూ ఎడ్యుకేషన్ సెంటర్లలోని పిల్లలందరికీ పాఠాలను బోధించడం జరుగుతోంది. గుంటూరు, తెనాలి, విజయవాడలలో గల మొత్తం 21 సెంటర్లలో 600 పిల్లల పాఠశాల చదువులు మాత్రమేకాక వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి వివరిస్తూ పిల్లల్ని సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తోంది డి.బి.ఆర్.సి.

**చదువు వీరి జీవితాల్లో అభివృద్ధిని సాధించే ఆయుధం కావాలన్నదే ఈ ప్రచారోద్యమం ముఖ్యోద్దేశం.** ■


కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

## వేస్ట్ పిక్కర్ల పరస్పర సహాయక సహకార పొదుపు సంఘాన్ని గూర్చి వేస్ట్ పిక్కర్లకు

# అవగాహనా కార్యక్రమాలు




**డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో గుంటూరులోని వేస్ట్ పిక్కర్లందరికీ కో-ఆపరేటివ్ సొసైటీ యొక్క ప్రాముఖ్యతను వివరించేందుకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వేస్ట్ పిక్కర్స్ పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్, గుంటూరు నగరంలోని వేస్ట్‌పిక్కర్ల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, అభివృద్ధి మరియు లింగ వివక్షను నిర్మూలించడం, సంఘంలోని సభ్యుల సమస్యల ను పరిష్కరించేందుకు స్థాపించబడిందని డి.బి.ఆర్.సి. ప్రాజక్టు కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ తెలియజేశారు.**

కో-ఆపరేటివ్ సొసైటి సూపర్‌వైజర్ బందెల రమేష్ గారు మాట్లాడుతూ సహకార సంఘంలో సభ్యత్వం పొందుటకు అర్హతల ు మరియు సభ్యత్వం పొందడం వలన కలిగే ఉపయోగాలను వేస్ట్ పిక్కర్లందరికీ వివరించడం జరిగింది.

### సంఘంలో సభ్యత్వం పొందుట వలన కలిగే లాభాలు:

- సంఘ సభ్యులకు ఆరోగ్యం, విద్యాభివృద్ధి గూర్చి అవగాహన కల్పించి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయడం జరుగుతుంది.
- సభ్యులలో నాయకత్వ లక్షణాలను మెరుగుపరచేందుకు తోడ్పడుతుంది.
- స్వచ్ఛంద పొదుపు సదుపాయం కల్పిస్తుంది.
- సంఘంలోని సభ్యుల అవసరాలకు స్వల్ప మరియు దీర్ఘకాలిక ఋణాలు అందిస్తుంది.
- ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పిస్తుంది.
- వేస్ట్ పిక్కర్ల సమస్యల పరిష్కారం సమయంలో వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలతో సత్సంబంధాలు పెంపొందిస్తుంది.
- సభ్యులకు కొలతలు, తూనికలను గూర్చి అవగాహన కల్పిస్తుంది.

వేస్ట్ పిక్కర్లు చాలీచాలని సంపాదనతో ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సందర్భాల్లో డబ్బు సమయానికి లభించక వడ్డీ వ్యాపారస్థుల వద్ద నుండి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకుని సమయానికి తిరిగి కట్టలేని పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇటువంటి ఇబ్బందుల నుండి బయటపడటానికి ప్రతి వేస్ట్ పిక్కర్ కోఆపరేటివ్ సొసైటి లో సభ్యత్వం తీసుకుని తక్కువ వడ్డీకి ఋణాలు పొందవచ్చు.

బాలాజీనగర్, గుంటూరు



అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పొందడానికి అర్హత ఉన్న వారిచేత దరఖాస్తులు పెట్టించి మంజూరయ్యేలా కృషి చేయడంలో కోఆపరేటివ్ సొసైటి సహకరిస్తుంది. ప్రస్తుతం ఈ సహకార సంఘంలో 264 మంది వేస్ట్‌పిక్కర్లు సభ్యత్వం పొంది నెలవారీగా పొదుపు చేసుకుంటున్నారు. వీరిలో కొంతమంది తమ అవసరాలకు ఋణాలను కూడా పొందివున్నారు. కాబట్టి నగరంలోని వేస్ట్ పిక్కర్లందరూ వేస్ట్‌పిక్కర్ల పరస్పర సహకారం సంఘంలో సభ్యత్వం పొంది ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని చుక్కాశామ్యూల్ అనిల్‌కుమార్ కోరారు.

ఈ అవగాహనా కార్యక్రమాలలో నగరంలోని 694 మంది వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు. అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బి. రమణమూర్తి, గుంటూరు నగర కోఆర్డినేటర్ వడ్డేరవితేజ, స్థానిక డి.బి.ఆర్.సి. కార్యకర్తలు పాల్గొన్నారు. ■

# దళిత గిరిజన బడ్జెట్ వాచ్

## జిల్లా టీమ్ సమావేశములు




**ఎస్సీ, ఎస్టీ కాంపొనెంట్ నిధులు సబ్‌ప్లాన్ చట్ట లక్ష్యాలతో వినియోగించాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.**

ది. 17-09-2020 గురువారం ఏలూరులోని కోర్టు సెంటర్ వద్ద గల ఆంధ్రప్రదేశ్ డ్రైవర్ల అసోసియేషన్ హాల్ నందు నిర్వహించిన దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. దళిత, గిరిజనులను మరియు సమాజంలోని ఇతర వర్గాల మధ్య సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించేవిధంగా పథకాలను రూపొందించి అమలు చేస్తున్న ప్రభుత్వ శాఖలకు మాత్రమే సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలని ఆయన కోరారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలు ఖర్చు చేస్తున్న నిధులు వినియోగాన్ని పర్యవేక్షించి ఆయా పథకాల సభ్యులు పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జి.ఒ.నం. 34 ప్రకారం జిల్లాలు ఖర్చు చేస్తున్న నిధులను పర్యవేక్షించడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరగవలసిన జిల్లాస్థాయి బడ్జెట్ పర్యవేక్షణ కమిటి సమావేశాలను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించే విధంగా బడ్జెట్‌వాచ్ కమిటి సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ఆయన సూచించారు.

ఎ.ఐ.డి.ఆర్.ఎఫ్.ప॥గో జనరల్ సెక్రటరీ **రవీంద్రనాథ్** మాట్లాడుతూ చట్టంలో జరిగే తప్పులను ఎత్తిచూపి అధికారులను ప్రశ్నించగలిగితే బాగుంటుందని, అందుకు చట్టం గురించి తెల ుసుకొని ఉండాలన్నారు.

న్యాయవాది **మోహన్‌చంద్ర** మాట్లాడుతూ ఆర్థిక స్వాతంత్ర్యం, సాంఘిక సమానత్వం వుంటే మనిషి బ్రతకగలగడం, పనిచేయడం పనిలోని గొప్పతనం తెలుసుకోగలుగుతాడని ఇందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లా కన్వీనర్ శింగవరపు జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు మత్తే బాబి, ఎరుకపాటి విజయ్, నికొలా, గుంపుల విక్టర్, రవీంద్రనాథ్, బి. రజనీ కుమార్, న్యాయవాది మోహన్‌చంద్ర, లక్ష్మీకుమారి, మేతర అజయ్, గోశాల ఝాన్సీ, అగ్నేసమ్మ తదితరులు పాల్గొన్నారు. ■



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

**ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో జరిగిన దళిత గిరిజనుల దృక్పథంలో బడ్జెట్ విశ్లేషణ సభలో ప్రధాన వక్తగా పాల్గొన్న అల్లడి దేవకుమార్ అన్నారు.**



గుంటూరు

ది. 30-09-2020 బుధవారం గుంటూరులో డా॥బి.ఆర్. అంబేద్కర్ భవన్ నందు దళిత గిరిజన బడ్జెట్‌వాచ్, గుంటూరు జిల్లా కమిటి సమావేశం జరిగింది.

ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద కేటాయిస్తున్న నిధులు, అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి దళిత గిరిజనులకు అవగాహన కల్పించాలని, క్షేత్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం పనిచేస్తున్న వ్యక్తులు, సంఘాలు సంస్థలకు సబ్‌ప్లాన్ చట్టం వివిధ శాఖలు అమలు చేస్తున్న వివిధ పథకాలపై శిక్షణ ఇవ్వాలని కోరారు.

ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మేడిద బాబూరావు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, మత్స్య, పశు సంవర్ధక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు వంటి ప్రధాన శాఖల అధికారులను కలిసి ఆయా శాఖలు అమలు చేస్తున్న పథకాలు, వాటికోసం మంజూరైన నిధులు, చేస్తున్న వ్యయంపై ప్రజలకు వివరించాలని కోరారు.

ఈ కార్యక్రమం గుంటూరు జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కన్వీనర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమణమూర్తి, ప్రముఖ న్యాయవాది బొడ్డు కోటేశ్వరరావు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు చంద్ర నాయక్, దళిత నాయకులు శిఖా నర్సింహారావు, జాలాది యేసుపాదం, రవికుమార్, డి.బి.ఆర్.సి. కార్యకర్తలు రవితేజ, రమేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

---

**ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ నిధులు సబ్‌ప్లాన్ చట్ట లక్ష్యాలకు వినియోగించాలని దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.**

స్థానిక సోషల్ సర్వీస్ సెంటర్ హాల్ నందు నిర్వహించిన దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కృష్ణా జిల్లా కమిటీ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. దళిత గిరిజనులకు, సమాజంలోని ఇతర వర్గాల మధ్య సామాజిక, ఆర్థిక వ్యత్యాసాల ను తగ్గించే విధంగా పథకాలను రూపొందించి అమలు చేస్తున్న ప్రభుత్వ శాఖలకు మాత్రమే సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలని ఆయన కోరారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలు ఖర్చు చేస్తున్న నిధుల వినియోగాన్ని పర్యవేక్షించి ఆయా పథకాల లక్ష్యాలు దళిత, గిరిజనులకు చేర్చే విధంగా బడ్జెట్‌వాచ్ కమిటి సభ్యులు పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జి.ఒ.నం 34 ప్రకారం జిల్లాలో ఖర్చు చేస్తున్న నిధులను పర్యవేక్షించడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరగవలసిన జిల్లా స్థాయి బడ్జెట్ పర్యవేక్షణ కమిటి సమావేశాలను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించే విధంగా బడ్జెట్‌వాచ్ కమిటి సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ఆయన సూచించారు.

విజయవాడ

జిల్లా కన్వీనర్ పిల్లి రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు యు. అనిత (వై. ఎస్.ఆర్.సి.పి. లీగల్‌సెల్ సభ్యురాలు), కె.వి.పి.ఎస్. రాష్ట్ర నాయకులు ఎ.మాల్యాద్రి, మైనార్టి నాయకులు ఎస్.కె. బేగ్, ఎమ్.ఆర్.పి.ఎస్. రాష్ట్ర నాయకురాలు ఎస్. దేవమణి, ఎమ్.ఆర్.పి.ఎస్. జిల్లా నాయకులు పి. యేసు, మాల మహానాడు నాయకులు ఎస్. వెంకటేశ్వరమ్మ, దళిత గిరిజన మహిళా నాయకురాలు చంద్రలీల, ఎస్సీ నాయకురాలు కె. మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ■






# దళిత గిరిజన పిల్లల కొరకు విద్యా, జీవన, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు



కానీ వేస్ట్‌పిక్కర్ల జీవన ప్రమాణాల అభివృద్ధికై పనిచేస్తున్న డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక అవగాహన కార్యక్రమాలు, ప్రచారోద్యమాలు, ఉచిత వైద్య శిబిరాలు మొదలైన కార్యక్రమాల తర్వాత ఇప్పుడిప్పుడే తాము కూడా సమాజంలోని అందరితో సమానమని, తమ బ్రతుకులో కూడా మార్పు వస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు వేస్టుపిక్కర్లంతా. అయితే ప్రపంచ దేశాలని వణికిస్తున్న కరోనా మహమ్మారి వేస్టు పిక్కర్ల జీవితాలని, వారి పిల్లల భవిష్యత్తును మరోసారి ప్రశ్నార్థకం చేసింది. లాక్‌డౌన్ కారణంగా పాఠశాలలు మూతపడడంతో వేస్ట్ పిక్కర్ల పిల్లలు చదువుకి మరల దూరం అయ్యారు. మిగిలిన వారంతా ఆన్లైన్ క్లాసుల ద్వారా చదువుకుంటుండగా.. పేదరికం, సాంకేతికత అందుబాటులో లేకపోవడం, ప్రభుత్వం కూడా వీరికోసం ఏవిధమైన

నిరక్ష్యరాస్యత, అవగాహన లేమి దానికితోడు సమాజం నుండి ఎదుర్కొంటున్న ఛీత్కరింపులు, అంటరానితనం, వివక్ష అనేవి కొన్ని దశాబ్దాల ంగా వేస్ట్ పిక్కర్ల జీవితాలలో వెలుగు, అభివృద్ధి అన్న పదాలు మచ్చుకైనా లేకుండా పేదరికంలోనికి నెట్టేశాయి.





తెనాలి



నాయుడుపేట
డంపింగ్‌యార్డు, గుంటూరు





సత్వర చర్యలు తీసుకోకపోవడంతో వేస్ట్ పిక్కర్ల పిల్లలంతా ఇళ్ళకే పరిమితమయ్యారు. కానీ ఇదే పరిస్థితి కొనసాగితే వీరి అభివృద్ధి అనేది మరికొన్ని దశాబ్దాలు వెనక్కివెళ్ళేలా తయారయ్యింది. అటువంటి సమయంలో వేస్ట్‌పిక్కర్లకు తోడుగా ఉండేందుకు వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేందుకు సంకల్పించింది డి.బి.ఆర్.సి. వెంటనే గుంటూరు, కృష్ణాజిల్లా, తెనాలి పరిసర ప్రాంతాలలో దాదాపు 20 ఏరియాలలో వేస్ట్ పిక్కర్ల పిల్లల కోసం ఎడ్యుకేషన్ సెంటర్లను ప్రారంభించింది డి.బి.ఆర్.సి.

ఆయా ప్రాతాలలో వాలంటీర్లను నియమించి పిల్లలంతా రోజూ ట్యూషన్ సెంటర్లకు హాజరయ్యి చక్కగా చదువుకొనేలా కృషి చేస్తోంది డి.బి.ఆర్. సి. ఈ ఎడ్యుకేషన్ సెంటర్ల నిర్వహణలో వేస్ట్ పిక్కర్లను, స్థానిక పెద్దలను, దాతలను భాగస్వాములను చేసి సామాజిక స్ఫూర్తిని అందరిలోను నింపుతోంది డి.బి.ఆర్.సి.

ఈ ఎడ్యుకేషన్ సెంటర్ల నిర్వహణ ద్వారా వేస్ట్ పిక్కర్ల పిల్లలు రోజూ చక్కగా చదువుకుంటూ, ఉన్నత భవిష్యత్తుకై శ్రమిస్తున్నారు. ■

# ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం క్రొత్తగా విడుదల చేసిన నియమ నిబంధనల తెలుగు అనువాదం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**సాంఘిక సంక్షేమ శాఖ**

**సర్క్యులర్ మెమో.నం.** 627352/CV.POA/2020 **తేది:** 10.10.2020

* * *

**విషయం:** సాంఘిక సంక్షేమ శాఖ - షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై అత్యాచారాల నిరోధక చట్టం 1989, సవరణ చట్టం 2015 అమలు చేయడం మరియు బాధితులకు సహాయ మరియు పునరావాస చర్యలపై చేయవలసిన పనులను గూర్చిన నియమాలు, సూచనలు, స్పష్టీకరణ గురించి-

Ref:
1. SC & ST (POA) చట్టం, 1989 మరియు సవరణ చట్టం, 2015 (చట్టం నెం. 1,2016)
2. SC's & ST's (POA) నియమాలు, 1995 మరియు సవరణ నియమాలు 2016.
3. G.O.Ms.No. 3, సాంఘిక సంక్షేమ శాఖ (CV.POA) 29.08.2016.
4. G.O.Ms.No. 76, సాంఘిక సంక్షేమ శాఖ (CV.POA) 28.11.2014.
5. G.O.Ms.No. 95, సాంఘిక సంక్షేమ శాఖ (CV.POA) 29.08.2016.
6. సర్క్యులర్ మెమో. నం. 1248417/CV.POA /2020, 09.10.2020.

* * *

**1.** రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు అందరూ పైన తెలిపిన సూచనలపై దృష్టి సారించే విధంగా మరియు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అత్యాచార నిరోధక చట్టం 1995, అత్యాచార బాధితులకు సహాయం మరియు పునరావాసానికై తీసుకోవలసిన చర్యలను గూర్చి భారత ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆదేశాలను జారీ చేస్తుంది. అంతేకాక ఎనెక్స్యూర్-1 లో తెలిపిన ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం 1989 మరియు సవరణ చట్టం 2015 యొక్క సంబంధిత విభాగాల క్రింద ఎస్సీ, ఎస్టీ లపై ఇతర కులాలకు చెందిన వారు చేసిన నేరాలకు గాను బాధితులకు ఉపశమనం మరియు ఇతర పునరావాస చర్యలకై పరిహారం చెల్లించబడుతోంది.

**2.** అత్యాచార నిరోధక చట్టం, 2016 లోని 12(ఎ) నియమం ప్రకారం జిల్లా మెజిస్ట్రేట్ /సబ్ డివిజనల్ / మెజిస్ట్రేట్ / ఇతర ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ నేరం జరిగిన 7 రోజులలోగా నేరానికి సంబంధించిన పాలనాపరమైన ఇతర ఏర్పాట్లు చేయాలి మరియు బాధితునికి, బాధిత కుటుంబానికి నగదు లేదా ఏదైనా ఇతర సహాయం లేదా రెండూ నియమాలను అనుసరించి చేయవలసి ఉంటుంది. అత్యాచార నిరోధక చట్టం 2016 లోని నియమాల ప్రకారం సెక్షన్ 7(2) క్రింద నేరం జరిగిన 60 రోజులలోగా స్పెషల్ కోర్టు లేదా ఎగ్జిక్యూటివ్ స్పెషల్ కోర్టు నందు చార్జిషీట్ ఫైల్ చేయాలి.

**3.** చట్టంలోని సెక్షన్ (10) క్రింద, నేరం గుర్తించబడిన ప్రాంతంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ స్థాయికి తక్కువ కాని అధికారిని జిల్లా మెజిస్ట్రేట్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మరియు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రక్షణ సెల్, ఇతర కమిటీలతో కో-ఆర్డినేట్ చేసేందుకు నియమించాలి.

**4.** జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులు, పోలీసులు మరియు సాంఘిక సంక్షేమ శాఖలలో సమీక్షా సమావేశాలలో గమనించిన విషయాల ం ఏమంటే నేరం జరిగిన వెంటనే ఛార్జి షీటు నిర్ణీత సమయంలో నమోదు చేయకపోవటం మరియు సహాయ కార్యక్రమాలు సమయానికి మంజూరు చేయక పోవడం / నిర్లక్ష్యంతో ఆలస్యం చేయడం / స్పష్టత లేకపోవడం / పైన పేర్కొన్న 2 నుండి 5 సూచనల క్రింద నిబంధనలు స్పష్టత అవసరం.

**5.** పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం క్రింద తెలిపిన నిబంధనలు/స్పష్టతలను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచార నిరోధక చట్టం 1989) మరియు సవరణ చట్టం 2015 మరియు నిబంధనల అమలుకై ఆదేశాలను జారీ చేస్తుంది.

| క్రమ సంఖ్య | సమస్య | వివరణ |
|---|---|---|
| 1 | ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి విచారణ చేపట్టడం మరియు రిలీఫ్ మంజూరుచేసేందుకు అవసరమైన కుల ధృవీకరణ పత్రాలను మంజూరు చేయడంలో రెవెన్యూ అధికారుల జాప్యం. | ఏదైనా నేరం జరిగినప్పుడు బాధితుడు/బాధితురాలి కుల ధృవీకరణ పత్రం క్రొత్తగా ఇవ్వవలసిన అవసరం లేదని పోలీస్ అధికారులకు స్పష్టీకరించడమైనది.<br>సంబంధిత అధికారులు రద్దు చేసేవరకు బాధితులు ప్రస్తుతం కలిగి ఉన్న కుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా చర్యలు ముందుకు వెళ్ళాలి. బాధితునికి/ బాధితురాలికి కుల ధ్రువీకరణ పత్రం లేనిచో 48 గంటల లోగా వారికి కుల ధ్రువీకరణ పత్రం అందించేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి. |
| 2 | వైద్య పరీక్షల నివేదికను జారీ చేయడంలో ఆల స్యం | నేరం జరిగిన 7 రోజుల లోగా వైద్య పరీక్షల నివేదిక ఇచ్చే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి |
| 3 | హత్య, మరణం, ఊచకోత, అత్యాచారం సామూహిక అత్యాచారం, శాశ్వత అంగవైకల్యం మరియు దొంగతనాల కేసులలో బాధితులకు, వారిపై ఆధారపడిన వారికి అదనపు సహాయం (రిలీఫ్) అందించాలా? | షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచార నిరోధక) చట్టం 1996 సెక్షన్ 46, ఎనగ్జర్-1 ప్రకారం బాధితులు మరియు వారిపై ఆధారపడిన వారి అర్హతల ప్రకారం వారికి అదనపు సహాయం మరియు పునరావాస కార్యక్రమాలు చేపట్టాలి. |
| 4 | అత్యాచారం, సామూహిక అత్యాచారం, ఊచకోత, శాశ్వత అంగవైకల్యం, దోపిడీ, దొంగతనం వంటి నేరాలలో బాధితులు మరణించకపోతే ఎస్సీ, ఎస్టీ (పిఒఎ) చట్టం ఎ96 సెక్షన్ 46, ఎనగ్జర్-1 ప్రకారం బాధితులు, వారిపై ఆధారపడినవారు అదనపు సహాయానికి అర్హత కలిగి ఉంటారా? | అవును, ఎస్సీ, ఎస్టీ (పిఒఎ) చట్టం 1995 సెక్షన్ నం. 96, ఎనగ్జర్-1 ప్రకారం బాధితులు మరియు వారిపై ఆధారపడిన వారి అర్హతల ప్రకారం వారికి అదనపు సహాయం మరియు పునరావాస కార్యక్రమాలు చేపట్టాలి. |
| 5 | అత్యాచారం, సామూహిక అత్యాచారం, ఊచకోత, శాశ్వత అంగవైకల్యం, దోపిడి, దొంగతనం వంటి నేరాలలో బాధితులు మరణించకపోతే ఎస్సీ, ఎస్టీ (పిఒఎ) చట్టం ఎ96 సెక్షన్ 46, ఎనక్స్యూర్-1 ప్రకారం బాధితులు, వారిపై ఆధారపడినవారు అదనపు సహాయానికి అర్హత కలిగి ఉంటారా?<br>కేసు యొక్క ఏ దశలో బాధితులపై ఆధారపడిన వారికి ఉపాధి కల్పించాలి. ఒకవేళ కేసులో నిందితుడు నిర్దోషిగా తేలితే ఏమి చేయాలి? | అవును, ఎస్సీ, ఎస్టీ (పిఒఎ) చట్టం 1995 సెక్షన్ నెం.96, ఎనగ్జర్-1 ప్రకారం వారు అదనపు సహాయానికి అర్హులు.<br>కేసు ఏ విధంగా ముగిసినాసరే బాధితులపై ఆధారపడిన వారికి 90 రోజులు (3 నెలలు) లోగా ఉపాధి కల్పించాలి. |

| క్రమ సంఖ్య | సమస్య | వివరణ |
|---|---|---|
| 6 | బాధిత కుటుంబానికి ఏవిధంగా ఉపాధి (శాశ్వతంగా/కాంట్రాక్టు/అవుట్‌సోర్సింగ్) ఇవ్వాలి? | బాధితులు లేదా వారిపై ఆధారపడిన వారు వారి వారి విద్యార్హతలను బట్టి ప్రభుత్వ శాఖలో జూనియర్ అసిస్టెంట్ స్థాయికి తగిన శాశ్వత ఉపాధి కల్పించాలి.<br>పెద్ద పెద్ద కేసుల విషయంలో బాధిత కుటుంబంలో సంపాదించే సభ్యుడు లేదు అని తెలిపేందుకు సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదు. |
| 7 | ఉపాధి కల్పించేందుకు అత్యధిక వయో పరిమితి ఎంత? | నిర్ణయించబడిన ఉద్యోగ పదవిలో ప్రత్యక్ష నియామకానికి సంబంధించి ప్రత్యేక సడలింపులతో ఎప్పటికప్పుడు ప్రభుత్వం జారీ చేసే నిబంధనలలో తెలిపిన ప్రకారం వయో పరిమితి ఉంటుంది. |
| 8 | ఎస్సీ, ఎస్టీ చట్టం (పిఒఎ) 1995 సెక్షన్ 46, ఎనగ్జర్-1 ప్రకారం బాధితులు, వారిపై ఆధారపడిన వారికి పెన్షన్లు మరియు ఇతర చెల్లింపుల విధానం | బాధితులపై ఆధారపడిన వారు ప్రభుత్వ ఉద్యోగులైతే వారికి పెన్షను ప్రతి నెలా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయించ బడుతుంది. లబ్దిదారుని జీవితకాలం పాటు ఈ పెన్షను అందించ బడుతుంది.<br>ఈ పెన్షను చెల్లింపు ఖర్చులన్నీ H/A/C:2225-01-MH (800)- GH (12) SH (05)-310-/312 బడ్జెట్ నుండి అందించబడతాయి. |
| 9 | బాధితులకు నిబంధనలు ఎస్సీ, ఎస్టీ (పిఒఎ) చట్టం 1995 సెక్షన్ (46) ఎనగ్జర్-1 ప్రకారం బాధితులకు అందించే వ్యవసాయ భూమి యొక్క విస్తీర్ణం మరియు ఖరీదు | 2.5 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట భూమి వ్యవసాయం / ఉద్యానవనాలకు అనువుగా ఉండే భూమిని అందించాలి. అయితే ఇందుకుగాను అందుబాటులో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఇవ్వవచ్చు లేదా స్థానిక మార్కెట్ ధర ప్రకారం భూమి కొనుగోలు చేసి అందించవచ్చు.<br>ఈ ఖర్చు అంతా H/A/C:2225-01-MH (800)- GH (12) SH (05)-310-/312 బడ్జెట్ నుండి అందించబడుతుంది. |
| 10 | బాధితులు లేదా వారిపై ఆధారపడిన వారికి అందించవలసిన ఇంటి యొక్క విస్తీర్ణం మరియు ఖరీదు | ప్రస్తుతం అమలులో వున్న రూరల్/అర్బన్ హౌసింగ్ స్కీమ్ క్రింద ప్రభుత్వం అందించే ఇంటిని పూర్తి సబ్సిడీతో అందించాలి. ఈ ఖర్చు మొత్తం<br>H/A/C:2225-01-MH (800)- GH (12) SH (05)-310-/312 బడ్జెట్ నుండి అందించబడుతుంది. |

| క్రమ సంఖ్య | సమస్య | వివరణ |
|---|---|---|
| 11 | బాధితులకు లేదా వారిపై ఆధారపడిన వారికి అందించవలసిన వస్తు సామాగ్రి యొక్క ఖర్చు / ఖరీదు | వరద ప్రభావిత ప్రజలకు అందించే సహాయానికి సమానంగా అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం జారీచేసే స్కేలు ప్రకారం అందించాలి. |
| 12 | బాధితులకు లేదా బాధిత కుటుంబాలకు అందించాల్సిన నిత్యావసరాల పరిమాణం మరియు ఖరీదు | బియ్యం - ఎ.ఎ.వై. కార్డులో నిర్ణయించబడిన స్కేలు ప్రకారం మిగిలిన నిత్యావసరాలు వరద ప్రభావిత ప్రజలకు అందించే సహాయానికి సమానంగా అందించేందుకు జారీచేసే స్కేలు ప్రకారం ఈ సహాయం 3 నెలల సమయానికి సరిపోయే విధంగా అందించాలి. |
| 13 | నిత్యావసరాలు, వస్తు సామాగ్రి, ఇళ్ళు మరియు వ్యవసాయం భూమిని అందించేందుకు అవసరమైన బడ్జెట్ | అత్యాచార నిరోధక చట్టం 1995 ప్రకారం బాధితులు, బాధిత కుటుంబాలకు అందించాల్సిన రిలీఫ్ వస్తువులు మరియు పునరావాసానికి అవసరమైన ఖర్చులన్నీ<br>H/A/C:2225-01-MH (800)- GH (12) SH (05)-310-/312 బడ్జెట్ నుండి అందించబడతాయి. |
| 14 | ఒకవేళ కేసు అత్యాచారాల నిరోధక చట్టం లోని ఒకటికన్నా ఎక్కువ సెక్షన్ల క్రింద నమోదు అయినట్లయితే అటువంటి సంబర్భాలలో చెల్లించాల్సిన సహాయము మిగిలిన విభాగాలకు నిర్ణయించిన స్కేల్ను మొత్తం లేదా అన్నింటికన్నా ఎక్కువ | మిగిలిన విభాగాలకు నిర్ణయించిన<br>మొత్తము కన్నా ఎక్కువ మొత్తము |
| 15 | అనుకోని కారణాల వలన సహాయము మంజూరు కొన్ని సంవత్సరాలుగా ఆగిపోయిన కేసుల విషయంలో ఆ సహాయాన్ని మంజూరు చేసేందుకు ఏదైనా నిర్ణీత సమయం ఉందా? | ఎటువంటి కాల పరిమితి లేదు-<br>సాంఘిక సంక్షేమ శాఖ<br>పభుత్వ మెమో నం. 13029 పి.ఒ.ఎ.1/ 200-1-,<br>తేదీ 22.09.2001 లో వివరించడం జరిగింది. |
| 16 | సంఘటన 2016 చట్ట సవరణకు ముందు జరిగింది, ఛార్జిషీట్ చట్ట సవరణ తర్వాత ఫైల్ చేయడం జరిగింది. అటువంటి సందర్భాలలో సవరణ చట్టం లోని నిబంధనల ప్రకారం సహాయం ముందస్తుగా అందిస్తారా లేదా సంఘటన జరిగినప్పటి నిబంధనల ప్రకారం అందజేస్తారా? | ఛార్జ్‌షీట్ ఫైల్ చేసే నాటికి అమలులో ఉన్న చట్ట నిబంధనలు, సెక్షన్ల ప్రకారం ఛార్జ్‌షీట్ ఫైల్ చేయాలి. అయితే ఛార్జ్‌షీట్ లోని సెక్షన్ల ప్రకారం ప్రస్తుతం అమలులో ఉన్న స్కేలులో సహాయం మంజూరు చేయాలి. |

| క్రమ సంఖ్య | సమస్య | వివరణ |
|---|---|---|
| 17 | నేరం/దారుణం జరిగింది దానికి సంబంధించి చార్జ్‌షీట్ క్రొత్త నిబంధనలు రాకముందే ఫైల్ చేయడం జరిగింది. కానీ కొన్ని పాలనాపరమైన లోపాల కారణంగా రిలీఫ్ మంజూరు ఆలస్యం అయింది. ఈలోగా ప్రభుత్వం క్రొత్త నిబంధనలను అమలు లోనికి తీసుకువచ్చింది. ఇటువంటి సందర్భాలలో సహాయం మంజూరు క్రొత్త నిబంధనల ప్రకారం అందించాలా లేక పాత నిబంధనల ప్రకారం అందించాలా? | హైకోర్టు జారీ చేసిన W.P.No.33107, 2018 & WP (PIL) No.79, 2019 తేదీ 24.9.2019 ప్రకారం ఛార్జ్‌షీట్ సవరణ చట్ట నిబందనల ప్రకారం ఫైల్ చేయాలి. దానికి అనుగుణంగా జి.ఒ.యం.యస్.నం. 95, 29.08.2019 ప్రకారం సంఘటన క్రొత్త నిబంధనలకు ముందుగా జరిగినప్పటికీ సహాయం అనేది క్రొత్త నిబంధనలో తెలిపిన స్కేలు ప్రకారం అందించాలి. |
| 18 | ఒకవేళ రేప్ కేసులో నిందితులు అనబడేవారు నిర్దోషులుగా తేల్చబడి కేసును కొట్టివేస్తే అత్యాచారానికి గురైన వారికి చట్టబద్ధమైన ప్రయోజనాలు, అదనపు రిలీఫ్ మరియు పునరావాస చర్యలు అమలు చేయాలా? | అవును, ఇటువంటి సందర్భాలలో బాధితులకు సహాయం అందించడం మరియు పునరావాసం కల్పించడంలో కేసు ఫలితం ఎటువంటి ప్రభావం చూపదు. ఫలితంతో సంబంధం లేకుండా విచారణ ముగిసిన తర్వాత బాధితురాలికి / కుటుంబ సభ్యులకు సహాయం అందజేయాలి. |

**6.** బాధితులకు, వారిపై ఆధారపడిన వారికి, కేసులో సాక్షులు మొ॥ వారికి టి.ఎ., డి.ఎ. మరియు డైట్ చార్జీలు, అవసరమైన సామాగ్రి, నిత్యావసరాలు మొ॥ అయ్యే ఖర్చులు రిలీఫ్ హెడ్ నుండి ఖర్చు చేయాలి. ఈ బడ్జెట్‌కు ఎటువంటి పరిమితులు లేవు.

**7.** షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచార నిరోధక) చట్టం మరియు నిబంధనలను నిర్ణీత సమయానికి ఖచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవలసిందిగా సాంఘిక సంక్షేమ శాఖ డైరక్టర్ మరియు అన్ని జిల్లాల కలెక్టర్లను కోరడమైనది.

**ముద్దాడ రవిచంద్ర**
సెక్రటరీ ఆఫ్ గవర్నమెంట్

**To**
డైరక్టర్ ఆఫ్ సోషల్ వెల్‌ఫేర్, ఎ.పి. తాడేపల్లి
(పైన తెలిపిన సూచనలను సంబంధిత అధికారులందరికీ తెలియజేయవలెను)
రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టర్లు
OSD to Dy.CM(TW)
OSC to M (SW)
PS to Secretary to Govt. (SW)
PS to Secretary to Govt. (TW)

**//FORWARDED : : BY ORDER //**

**SECTION OFFICER**


దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

ప్రభుత్వ పథకాల సమాచారం

# వై.ఎస్సార్ సంపూర్ణ పోషణ

గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లల్లో పోషకాహార లోపం వలన కలిగే రక్తహీనత, ఎదుగుదల లోపం, మాతా శిశు మరణాలు తదితర ఆరోగ్య సమస్యలను నివారించి సుసంపన్నమైన, ఆరోగ్యవంతమైన భావి భారత పౌరులను తీర్చిదిద్దే లక్ష్యంతో...

## ప్రతి నెలా అందించే పోషకాహారం

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ

**గర్భవతులు & బాలింతలు (6.4 లక్షలు)**

| | |
|---|---|
| రాగి పిండి | 1 కెజి. |
| బెల్లం | 250 గ్రా. |
| వేరుశెనగ చిక్కి | 250 గ్రా. |
| ఎండు ఖర్జూరం | 250 గ్రా. |
| సజ్జ/జొన్నపిండి | 1 కెజి. |
| అటుకులు | 1 కెజి. |
| ప్రతి రోజూ అన్నము, పప్పు, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, కోడి గ్రుడ్డు, 200 మి.లీ. పాలతో భోజనం | |

**6-36 నెలల పిల్లలు (13.5 లక్షలు)**

| | |
|---|---|
|  | బాలామృతం 2.5 కేజీలు |
|  | కోడి గ్రుడ్లు 25 |
|  | పాలు 2.5 లీటర్లు |

**36-72 నెలల పిల్లలు (7.06 లక్షలు)**

| |
|---|
| ఉడికించిన శనగలు - ప్రతి రోజూ 20 గ్రా॥ |
| కోడి గుడ్లు - ప్రతి రోజూ 1 |
| పాలు ప్రతి రోజూ 100 మి.లీ. |
| ప్రతి రోజూ అన్నము, పప్పు, ఆకుకూర, కూరగాయల సాంబారుతో మధ్యాహ్న భోజనం |

## గర్భవతులకు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రంలో అందించు భోజన వివరములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| సోమవారం / గురువారం | అన్నము (125 గ్రా) | కూరగాయలతో సాంబారు (150 గ్రా) | | కోడిగ్రుడ్డు కూర | పాలు (200 ML) |
| మంగళవారం / శుక్రవారం | అన్నము (125 గ్రా) | పప్పు (30 గ్రా) | తోటకూర కూర (150 గ్రా.) | కోడిగ్రుడ్డు (1) | పాలు (200 ML) |
| బుధవారం / శనివారం | అన్నము (125 గ్రా) | పప్పు (30 గ్రా) | గోంగూర కూర (150 గ్రా.) | కోడిగ్రుడ్డు (1) | పాలు (200 ML) |

## 3 నుండి 6 సం॥ ల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రంలో అందించు భోజన వివరములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| సోమవారం / గురువారం | అన్నము (75 గ్రా) | కూరగాయలతో సాంబారు (50 గ్రా) | | కోడిగ్రుడ్డు కూర | పాలు (100 ML) |
| మంగళవారం / శుక్రవారం | అన్నము (75 గ్రా) | పప్పు (15 గ్రా) | తోటకూర కూర (50 గ్రా.) | కోడిగ్రుడ్డు (1) | పాలు (100 ML) |
| బుధవారం / శనివారం | అన్నము (75 గ్రా) | పప్పు (15 గ్రా) | గోంగూర కూర (50 గ్రా.) | కోడిగ్రుడ్డు (1) | పాలు (100 ML) |

# డి.బి.ఆర్.సి. చొరవతో
# అభివృద్ధి వైపు తొలి అడుగులు వేస్తున్న వడ్డేశ్వరం యానాదులు



వడ్డేశ్వరంలోని వేస్ట్‌పిక్కర్లకు నిత్యావసరాల పంపిణీ చేస్తున్న రాష్ట్ర మద్య నిషేద కమిటీ చైర్మన్ వి. లక్ష్మణరెడ్డి

**వాళ్ళు** అనాధలైన యానాదులు. వాళ్ళు చెత్త నుండి సంపదను సృష్టించే పర్యావరణ శ్రామికులు. వాళ్లే వడ్డేశ్వరంలో దశాబ్ద కాలంగా జీవిస్తున్న అమాయకపు జీవులు. వాళ్ళకు ఆధార్ కార్డంటే తెలియదు..వాళ్ళ పిల్లలకు అంగన్‌వాడీ తెలియదు.. వారికి రేషన్ కార్డులు లేవు..పౌష్టికాహారం అందదు.. అక్కడ బాల కార్యికుల సంఖ్య అధికం, బాల్య వివాహాలు నిత్యకృత్యం.

వడ్డేశ్వరం గుంటూ**రు జిల్లా తాడేపల్లి** మండలంలోని గ్రామం. అదే గ్రామంలో ఊరికి చివరన ఒక ప్రైవేటు స్థలంలో గత 11 సం॥లుగా ఎస్టి యానాది కులానికి చెందిన 36 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ 36 కుటుంబాలకు చెత్త సేకరణే జీవనోపాధి. గతంలో విజయవాడ లోని డంపింగ్ యార్డు, పరిసర ప్రాంతాలలో నివాసం ఉండేవారు. అయితే విజయవాడ లోని డంపింగ్ యార్డు మూసివేయడంతో వీరంతా విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాలకు చెల్లాచెదురై పోయారు. చెత్త ఏరుకునే క్రమంలో వడ్డేశ్వరం ఊరి చివరన రైల్వే గేటు పక్కనగల ప్రైవేటు వ్యక్తులకు చెందిన ఖాళీ స్థలాన్ని గుర్తించి నెమ్మదిగా ఒకరి తర్వాత ఒకరు మొత్తం 36 కుటుంబాలవారు అక్కడ తాత్కాలిక గుడారాలు ఏర్పరచుకొని జీవనం సాగిస్తున్నారు. పిల్లలు పెద్దలు కలిపి 120 మంది జనాభా గల ఈ 36 కుటుంబాల వారంతా నిరక్షరాస్యులు. ఉదయాన్నే 4 గం॥లకు నిద్రలేచి భుజంమీద ఖాళీ సంచి వేసుకొని చెత్త ఏరుకోవడం కోసం మైళ్ళకు మైళ్లు నడిచి వెళ్తుంటారు. ఈ క్రమంలో ఎన్ని సమస్యలు ఎదురైనా సరే ఇల్లు గడవడానికి సరిపడా ఆదాయం సమకూరేంత వరకు వారి ప్రయాణం కొనసాగుతూనే ఉంటుంది. ఇతరులకు నష్టం కలిగించేంది లేదు, ఇతరుల

నా పేరు **కత్తి చెంచయ్య..** **వయస్సు 30 సం॥లు. చిన్నతనంలోనే తల్లి చనిపోవడంతో 2వ తరగతికే చదువు మానేయాల్సి వచ్చింది. తండ్రి తాగుడుకి బానిస కావడంతో సరైన దారిలో నడిపించేవారే లేరు. దాంతో ఆకలి బాధను ఎదుర్కొనేందుకు చుట్టుపక్కలి వారితో కలిసి చెత్త ఏరుకునేందుకు వెళ్ళేవాడిని. ఒకసారి డంపింగ్ యార్డులోని పొగవల్ల సొమ్మసిల్లి పడిపోయాను. సాయంత్రం దాకా అలాగే పడిపోయిఉన్నాను. నాతోటివారు అటుగావచ్చినప్పుడు నన్నుచూసి చెత్త బండిపైనే నన్ను హాస్పటల్‌కు తీసుకువెళ్ళి బ్రతికించారు. కోలుకున్న తరువాత ఒక్కసారి నా పరిస్థితిని, నా కమ్యూనిటీ పరిస్థితిని గమనించారు. మాకు అక్షర జ్ఞానం లేదు. నా కోసం, నన్ను ఆదుకున్న నా కమ్యూనిటీ కోసం నిలబడాలని నిర్ణయించుకొని.. ధైర్యం చేసి 10/- వడ్డీకి 15,000/- అప్పు తీసుకుని స్క్రాప్ షాప్ పెట్టాను. మా ప్రాంతంలో ఉంటున్న వేస్ట్ పిక్కర్లంతా ఇప్పుడు చెత్తను నా షాపులోనే అమ్ముతారు. డి.బి.ఆర్.సి. మమ్మల్ని గుర్తించి మాకు అండగా నిలిచినప్పటి నుండి మా కమ్యూనిటీ సమస్యల పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడుతున్నాను. పిల్లలందరూ పనికి వెళ్ళకుండా బడికి వెళ్ళేలా అందరినీ ప్రోత్సహిస్తున్నాను. ఒక కమ్యూనిటీలో మార్పుకై తమ సమస్యలను, ఇబ్బందులను ధైర్యంగా వినిపించగలిగి, నిబద్ధతతో పనిచేసే నాయకులు మానుండే రావాలన్న అవసరాన్ని మాకు తెలియజేసి, మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్న డి.బి.ఆర్.సి. కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.** ◆





కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

సహాయానికై అర్థించింది లేదు, అయినప్పటికీ చుట్టుపక్కలవారి ఛీత్కరింపులు, పోలీసుల బెదిరింపులు వంటివి ఎవరికీ చెప్పుకోలేని బాధలు.

అయితే సఫాయి కర్మచారుల అభివృద్ధికై పనిచేస్తున్న క్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వడ్డేశ్వరంలో కనీస అవసరాలు

నా పేరు **బొజ్జా లక్ష్మమ్మ..** **వయస్సు 33 సం॥లు. మమ్మల్ని పట్టించుకునే వారు లేరు. దారిచూపి సహాయం చేసేవారు లేరు. మా పరిస్థితిలో ఇంక మార్పు రాదు. అందుకే మేము కూడా ఈ జీవనానికి, ఈ పరిస్థితులకు అలవాటు పడిపోయాము.** ◆



నా పేరు **కత్తి సుబ్బమ్మ..** **వయస్సు 45 సం॥లు. భర్త 6 సం॥ల క్రితం వదిలి వెళ్ళిపోయాడు. ముగ్గురి పిల్లల భారం ఒక్కదాన్నే మోస్తున్నాను. ఉదయం 4 గం॥ల కల్లా ఒక టీ త్రాగి చెత్త ఏరుకునేందుకు వెడతాను. తిరిగి సాయంత్రం 4 గం॥లకు ఇల్లు చేరుకునేంత వరకు ఆకలి అనే మాటనే మర్చిపోతాను. కేవలం ఒంటి పూట భోజనం చేస్తూ గత 6 సం॥ల ుగా నా పిల్లలకు నాలాంటి పరిస్థితి రాకూడదని కష్టపడుతున్నాను. నాకు చదువు లేదు. ఆలోచన చెప్పేవారు, సహాయం చేసేవారు లేదు. చెత్తను వ్యాపారికి అమ్మే క్రమంలో కాటాను గమనించడం కూడా తెలియదు. వ్యాపారి ఎంత ఇస్తే అంత తీసుకుని ఇంటికి రావటమే. చదువూ, సంధ్యా లేకుండా భర్త వదలివేసిన నాలాంటి సగటు మహిళ కష్టాన్ని నమ్ముకుని ఇబ్బందుల్ని ఎదుర్కొంటూ బతుకుజీవుడా అని కాలం గడుపుతున్న మాకు డి.బి.ఆర్.సి. వారు అండగా నిలబడటం వల్ల ధైర్యంగా ముందుకు అడుగులు వేస్తున్నాము.** ◆



నా పేరు **యాటగిరి రమణమ్మ..** **వయస్సు 28 సం॥లు. నా భర్త నాగరాజుకి ఒక చేయి, కాలు సరిగా పనిచేయదు. మా దురదృష్టంకొద్దీ మా కొడుకు శివశంకర్ (3) వెన్నులో ఆరోగ్య సమస్యతో లేచి నిలబడలేడు. మెడ కూడా నిలబడదు. దాంతో 24 గం॥లూ బాబుకు కాపలా ఉండక తప్పదు. వికలాంగుడైన భర్తను తోడు తీసుకొని చంటి బిడ్డను చంకలో పెట్టుకొని పొట్టకూటికోసం పరుగులు పెట్టక తప్పదు. నాకు, నా కుటుంబానికి రేషన్, ఆధార్, కుల ధృవీకరణ పత్రాలు అన్నీ ఉన్నాయి. కానీ నా భర్తకు, కొడుకుకు వికలాంగుల పెన్షన్ పొందడానికి అర్హులమని, దానికోసం దరఖాస్తు చేసుకోవాలని కూడా తెలియదు.** ◆



(నీటి వసతి, కరెంటు, ఇల్లు, ఆహారం మొ॥) కూడా లేకుండా దుర్భరంగా జీవనం సాగిస్తున్న ఈ కుటుంబాలను గుర్తించడం జరిగింది. రేషన్ కార్డు, ఆధార్ కార్డు వంటి సామాజిక అర్హతలకు కూడా నోచుకోని వీరికి నీళ్ళు, కరెంటు, ఇళ్ళ స్థలాల వంటివి ఎండమావే. తరచుగా వీరిని కలుసుకొని వీరి సమస్యలను గూర్చి అడిగి తెలుసుకొని వీరికి ముందుగా అవసరమైన ఆరోగ్యం, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గూర్చిన అవగాహన కల్పించడం మొదలుపెట్టింది డి.బి.ఆర్.సి. ప్రభుత్వం వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికై ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాల ను గూర్చి వివరించింది. అయితే వీరంతా వలస కూలీలు కావడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు అవసరమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం మొదలైనవి ఏవీకూడా వీరికి లేవు.

వీరి పరిస్థితిని గమనించి వీరి సమస్యలను గుర్తించి వారి ఇబ్బందుల్లో తోడుగా నిలవడం, అపరిశుభ్ర వాతావరణంలో జీవిస్తున్న వీరికోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేసింది. వీరిలో గుర్తింపు కార్డులు లేని వారిని గుర్తించి వారందరికి రేషన్, ఆధార్ కార్డులు, కుల ధృవీకరణ పత్రాలు కలిగివుండాల్సిన ఆవశ్యకతను వివరించి వాటికోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలో, తెలియజేసి వారందరికీ ఆధార్ కార్డులు వచ్చేలా కృషి చేసింది. అలాగే స్థానిక సచివాలయ అధికారులను కలిసి వేస్ట్‌పిక్కర్ల బాధలను వివరించి రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేయించింది. పిల్లలందరూ పాఠశాల చదువుకు అలవాటు పడేలా చేసేందుకు వీరి పిల్లల కోసం 'ఎడ్యుకేషన్ సెంటర్' ను ప్రారంభించింది. అంతేకాకుండా వీరికి ప్రభుత్వ గుర్తింపు లేకపోవడంతో వీరు నివసిస్తున్న ప్రాంతానికి గ్రామ వాలంటీర్‌ను కూడా నియమించలేదు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్ళగా వారు స్పందించి గ్రామ వాల ంటీర్‌ను నియమించారు.

వీరు నివశిస్తున్న ప్రాంతం ప్రైవేటు స్థలం కావడంతో ప్రస్తుతం ఆ స్థల యజమాని వీరిని ఉన్నపళంగా ఖాళీ చేయమని ఒత్తిడి తెస్తున్నారు. అంతేకాక భారీ వర్షాలు పడితే బిక్కుబిక్కుమంటూ బురదలో, వర్షం నీటిలో నేల ఆరే వరకూ వేచి వుండాల్సిందే. వీరి పరిస్థితిని గమనించిన డి.బి.ఆర్.సి. స్థానిక గ్రామ సచివాలయం మరియు తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. దీనిపై విచారించి వాస్తవాలు తెలుసుకున్న అధికారులు వీరికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. స్థలాల కేటాయింపు జరిగే వరకూ వీరికి తాత్కాలికంగా ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించారు. ■

## దళిత మహిళా రైతులకు

# పంట సాగు విధానం, వ్యవసాయాభివృద్ధి పథకాలపై

## తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహనా సదస్సులు

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి.) ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రంలోని **సిద్ధిపేట, మెదక్, వరంగల్ అర్బన్, కామారెడ్డి** తదితర జిల్లాల్లో వ్యవసాయ పొలాల వద్ద **'పంటల సాగు విధానం, వ్యవసాయ పథకాలపై దళిత మహిళా రైతులకు అవగాహన సదస్సులు'** నిర్వహించడం జరిగింది.

ఈ సదస్సులలో వాణిజ్య పంటలైన మొక్కజొన్న, పత్తి పంటల సాగును తగ్గించి ఆహార పంటలైన కొర్రలు, సజ్జలు, కూరగాయలను పండిస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని పెంపొందించుకోవాలని సూచించడం జరిగింది. మూడు ఎకరాలు పొందిన దళితులు ఆహార పంటలను పండించి ఆర్థికంగా ఎదిగి, స్వయం గౌరవంతో జీవించాలని డి.బి.ఆర్.సి. విజ్ఞప్తి చేసింది. దళితులకు భూమి విలువ, గౌరవాన్ని పెంపొందిస్తుందని, నియంత్రిత సాగు స్థానంలో సమగ్ర వ్యవసాయ విధానాన్ని ప్రభుత్వం రూపొందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విద్యుత్తు, బోర్లు, మోటర్లు, నీటి వసతి, భూమి అభివృద్ధి, భూసార పరీక్షలు వంటి అనేక రైతు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాల్సిందిగా డి.బి.ఆర్.సి. విజ్ఞప్తి చేయడం జరిగింది. పలు జిల్లాల్లో నిర్వహించబడిన ఈ కార్యక్రమాల్లో డి.బి.ఆర్.సి. రాష్ట్ర కన్వీనర్ **పి. శంకర్,** సిద్ధిపేట జిల్లా కోఆర్డినేటర్ **దాసరి ఎగొండ స్వామి,** వరంగల్ రూరల్ జిల్లా కోఆర్డినేటర్ **చుంచు రాజేందర్,** కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ **తలారి ప్రభాకర్,** మెదక్ జిల్లా కోఆర్డినేటర్ **దుబాషి సంజీవ్,** సిద్ధిపేట జిల్లా కోఆర్డినేటర్ **ముత్యాల భూపాల్,** రైతులు, స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు, డి.బి.ఆర్.సి. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి జిల్లా


వరంగల్ అర్బన్ జిల్లా


కామారెడ్డి జిల్లా


వరంగల్ రూరల్ జిల్లా


సిద్ధిపేట జిల్లా


కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



వరంగల్ అర్బన్ జిల్లా



కామారెడ్డి జిల్లా



వరంగల్ అర్బన్ జిల్లా



మెదక్ జిల్లా



సిద్ధిపేట జిల్లా

## కొవిడ్-19 పై పోరులో...

# దళిత బహుజన రిసోర్స్ సెంటర్ చేసిన సహాయ కార్యక్రమాల చిత్రమాలిక



సత్తెనపల్లి లోని బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు నిత్యావసరాల పంపిణీ




గాజువాకలోని ఎస్టి కాలనీ వేస్ట్ పిక్కర్లకు నిత్యావసర సరుకులు మరియు రక్షణ పరికరాల పంపిణీ కార్యక్రమం



విజయవాడ సమీపంలోని కం(డ్రిక లో వికాలాంగులు మరియు ట్రాన్స్‌జెండర్లకు నిత్యావసరాల పంపిణి కార్యక్రమము

ఉపాధి హామీ కూలీలకు కరోనాపై అవగాహన కల్పిస్తున్న డి.బి.ఆర్.సి. కార్యకర్తలు












కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్.అంబేద్కర్



గుంటూరు ఆటోనగర్ వద్ద జాతీయ రహదారుల వెంట సైకిళ్ళపై, నడుచుకుంటూ వెళ్తున్న వలస కార్మికులకు త్రాగునీరు, అల్పాహారం, పండ్లు & గ్లూకోజ్ ప్యాకెట్టు పంపిణీ చేస్తున్న డి.బి.ఆర్.సి. బృందం





వలస కూలీలకు నిత్యావసరాల పంపిణీ కార్యక్రమము



విజయవాడలోని వలస కూలీలకు వారి స్వంత ప్రాంతాలకు వెళ్లడానికి రవాణా ఏర్పాట్లకై సహకరించిన డి.బి.ఆర్.సి.




**కోవిడ్-19 కష్టకాలంలో డి.బిఆర్.సి. ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో నిర్వహించిన సహాయ కార్యక్రమాలపై రూపొందించిన పుస్తకాన్ని...**

రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరిస్తున్న
గౌ॥ ఆంధ్రప్రదేశ్ హోం శాఖామాత్యులు శ్రీమతి **మేకతోటి సుచరిత**
ఐ.ఆర్.ఎస్. అధికారి శ్రీ **మేకతోటి దయాసాగర్**



గుంటూరు జిల్లాస్థాయి కార్యక్రమంలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సత్తెనపల్లి శాసనసభ్యులు శ్రీ **అంబటి రాంబాబు**

**DALIT BAHUJAN RESOURCE CENTRE**
D.No. 4-16-25/6, Bandlamudi Complex, 4th line, Bharatpet, Amaravathi Road,
GUNTUR-522 002. Ph : 0863 - 2254271 e-mail : apdbrc@gmail.com